## <u>స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **దీ.23-10-2025** గురువారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 21-10-2025.

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/194- ది.19-09-2025 శుక్రవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/195- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 ఏరియాలోని ఈ క్రింది తెలిపిన కాంప్లెక్స్ ల నందలి షాపుల 3 సంవత్సరముల లీజుకాలము పూర్తి అయినందున మరియు సదరు షాపుల యొక్క లీజుకాలము 25 సంవత్సరములు లోపు వున్నందున, సదరు కాంప్లెక్స్ ల నందలి ఈ క్రింది తెలిపిన షాపుల లీజులు రెన్యూవల్ చేయవలసియున్నది.

ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, మూడు సంవత్సరముల లీజు కాలపరిమితి నిండిన షాపులకు లీజుదారులు సమీపంలో ఉన్న షాపుల మునుపటి అద్దె లేదా ప్రస్తుత మార్కెట్ విలువ కంటే 33 1/3% ఎక్కువ మొత్తంలో లీజును పునరుద్ధరించడానికి అంగీకరిస్తే, ఏది ఎక్కువ అయితే దానిని అద్దెగా నిర్ణయించవలసినదిగా తెలియజేసియున్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ పేరు మరియు రెన్యూవల్ చేయవలసిన షాపుల నంబర్లు ఈ దిగువ పట్టికలో తెలియజేయడమైనది.

| వ. సంఖ్య | కాంప్లెక్స్ నంబరు | కాంప్లెక్స్ పేరు | లీజు రెన్యూవల్ చేయవలసిన షాపు నంబర్లు | లీజు రెన్యూవల్ చేయవలసిన మొత్తము షాపుల సంఖ్య |
|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** |
| 1 | 54 | హోల్ సేల్ ఫ్లవర్ మార్కెట్ | 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 18, 19, 20, 21, 22, 23, 24, 25, 27, 28, 29, 30, 31, 32, 33, 34, 36, 37, 38, 39, 41, 42, 43, 44, 45, 46, 47, 48, 49, 50, 51, 52, 53, 54, 55, 56, 57, 58, 59, 60, 61, 62, 63, 64, 65, 66, 67, 68, 69, 70, 71, 72, 73, 74, 75, 76, 77, 78, 79, 80 & 81 | 78 (2 Spells) |
| 2 | 75 | జక్కంపూడి కమర్షియల్ కాంప్లెక్స్ | 3, 4, 7, 8 & 16 | 5 |

కావున, ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, పై పట్టికలో పేర్కొనబడిన షాపుల యొక్క లీజు ప్రారంభ తేది, ప్రస్తుతపు అద్దె, సదరు అద్దెపై 33 1/3% పెంపుదల చేయగా వచ్చు మొత్తము మరియు ఆయా కాంప్లెక్స్ ల సమీపములో ప్రస్తుతము కొనసాగుచున్న అద్దె రెండింటిలో ఏది ఎక్కువ అయితే ఆ మొత్తము పెంచుటకు ప్రతిపాదించిన వివరములతో కూడిన జాబితాను యిందుతో జతపరచుచూ, ఆయా షాపులకు ఎదురుగా ప్రతిపాదించిన కాలములకు లీజు పొడిగించు విషయమై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N1-114748/2025 – E.No.100105)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.191, తేది.19-09-2025 నందు వాయిదా వేయడమైనది)***

3/196- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-3 ఏరియాలోని ఈ క్రింది తెలిపిన కాంప్లెక్స్ ల నందలి షాపుల 3 సంవత్సరముల లీజుకాలము పూర్తి అయినందున మరియు సదరు షాపుల యొక్క లీజుకాలము 25 సంవత్సరములు లోపు వున్నందున, సదరు కాంప్లెక్స్ ల నందలి ఈ క్రింది తెలిపిన షాపుల లీజులు రెన్యూవల్ చేయవలసియున్నది.

ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, మూడు సంవత్సరముల లీజు కాలపరిమితి నిండిన షాపులకు లీజుదారులు సమీపంలో ఉన్న షాపుల మునుపటి అద్దె లేదా ప్రస్తుత మార్కెట్ విలువ కంటే 33 1/3% ఎక్కువ మొత్తంలో లీజును పునరుద్ధరించడానికి అంగీకరిస్తే, ఏది ఎక్కువ అయితే దానిని అద్దెగా నిర్ణయించవలసినదిగా తెలియజేసియున్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ పేరు మరియు రెన్యూవల్ చేయవలసిన షాపుల నంబర్లు ఈ దిగువ పట్టికలో తెలియజేయడమైనది.

| వ. సంఖ్య | కాంప్లెక్స్ నంబరు | కాంప్లెక్స్ పేరు | లీజు రెన్యూవల్ చేయవలసిన షాపు నంబర్లు | లీజు రెన్యూవల్ చేయవలసిన మొత్తము షాపుల సంఖ్య |
|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** |
| 1 | 38 | బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ | 1, 2, 3, 8, 10, 12, 16, 17, 20, 21, 22, 23, 24, 33, 34, 38, 39 & 42 | 18 (2 Spells) |
| 2 | 39 | దుర్గాపేట వెజిటబుల్ మార్కెట్ కాంప్లెక్స్ | 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15 & 16 | 16 (2 Spells) |
| 3 | 42 | ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం షాపింగ్ కాంప్లెక్స్ | D1, D2, D3, D4, D5, D6, D7, D8, D9 & D10 | 10 (2 Spells) |
| 4 | 44 | VMC కమర్షియల్ కాంప్లెక్స్, సాయిబాబా టెంపుల్ రోడ్, పటమట | 9 | 1 |
| 5 | 45 | బొబ్బా వెంకటేశ్వరరావు (B.V.R) షాపింగ్ కాంప్లెక్స్ | 1, 3 & 5 | 3 (2 Spells) |
| 6 | 46 | A.I.R. కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ | 3 & 4 | 2 (2 Spells) |
| 7 | 48 | IGMC Stadium సమీపమున గల డ్వాక్రా షాపు | 1 | 1 |

| | | | | |
|---|---|---|---|---|
| 8 | 65 | దర్శిపేట చేపల మార్కెట్ | 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 18, 19, 20, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 29, 30, 31, 32, 33, 34, 35, 36, 37, 38, 39, 40, 41, 42, 43, C1, C2, C3, C4, C5, C6, C7, C8, C9 & C10 | 53 (2 Spells) |

కావున, ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, పై పట్టికలో పేర్కొనబడిన షాపుల యొక్క లీజు ప్రారంభ తేది, ప్రస్తుతపు అద్దె, సదరు అద్దెపై 33 1/3% పెంపుదల చేయగా వచ్చు మొత్తము మరియు ఆయా కాంప్లెక్స్ ల సమీపములో ప్రస్తుతము కొనసాగుచున్న అద్దె రెండింటిలో ఏది ఎక్కువ అయితే ఆ మొత్తము పెంచుటకు ప్రతిపాదించిన వివరములతో కూడిన జాబితాను యిందుతో జతపరచుచూ, ఆయా షాపులకు ఎదురుగా ప్రతిపాదించిన కాలములకు లీజు పొడిగించు విషయమై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N5-110030/2020 – E.No.100082)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.192, తేది.19-09-2025 నందు వాయిదా వేయడమైనది)***

4/197- విజయవాడ నగర పాలక సంస్థ ఇంజనీరింగు విభాగము నందు గత 7 సంవత్సరముల నుండి పనిచేయుచున్న ఇద్దరు (2) గ్రాడ్యుయేట్ ఇంజనీర్లు (టెక్నికల్), VMC చేపట్టిన వివిధ పనులను నిర్వహించడానికి రెగ్యులర్ AE/AEE ల మాదిరిగానే కాంట్రాక్ట్ ప్రాతిపదికన స్థాయి సంఘము వారి S.C No.S.C/2024-2025/58, తేది.30-09-2024న ది. 01-10-2024 నుండి ది.30-09-2025 వరకు కొనసాగించుటకు ఆమోదము తెలిపినారు.

ప్రస్తుతము విజయవాడ నగర పాలక సంస్థ ఇంజనీరింగు విభాగము నందు 7 సంవత్సరముల నుండి పనిచేయుచున్న ఇద్దరు (2) గ్రాడ్యుయేట్ ఇంజనీర్లు (టెక్నికల్) అనగా 1) బి. రాజ్యలక్ష్మి 2) సి.హెచ్ అహ్జ్య సింగ్ సేవలు అవసరము కలదు. కావున పైన పేర్కొన్న గ్రాడ్యుయేట్ ఇంజనీర్లు (టెక్నికల్) ప్రస్తుత కాంట్రాక్ట్ వ్యవధి 30.09.2025 నాటికి ముగియనుంది. VMC లో సాంకేతిక (టెక్నికల్) అధికారుల కొరత కారణంగా 01.10.2025 నుండి 30.09.2026 వరకు వారి సేవలను కొనసాగించాల్సిన అవసరం ఉంది. వీరికి ఇరువురికీ ఒక్కొక్కరికి నెలకు రూ.30,255/- లు చొప్పున ఇ.పి.యఫ్ @13% కలిపి ది.01-10-2025 నుండి ది.30-09-2026 వరకు కాంట్రాక్టు పద్ధతిలో కొనసాగించుటకు రూ. 7,91,640/- అంచనాలను తయారు చేసి, ఈ మొత్తమును విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల (Budget code 210-10-11) నుండి ఇచ్చుటకు వ్రాసిన ప్రియాంబులు స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు సమర్పించటమైనది.
(ఆర్.సి /సి.ఇ /ఇ ఇ –III /106605/2015)

5/198- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-2 ఏరియాలోని ఈ క్రింది తెలిపిన కాంప్లెక్స్ ల నందలి షాపుల 3 సంవత్సరముల లీజుకాలము పూర్తి అయినందున మరియు సదరు షాపుల యొక్క లీజుకాలము 25 సంవత్సరములు లోపు వున్నందున, సదరు కాంప్లెక్స్ ల నందలి ఈ క్రింది తెలిపిన షాపుల లీజులు రెన్యూవల్ చేయవలసియున్నది.

ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, మూడు సంవత్సరముల లీజు కాలపరిమితి నిండిన షాపులకు లీజుదారులు సమీపంలో ఉన్న షాపుల మునుపటి అద్దె లేదా ప్రస్తుత మార్కెట్ విలువ కంటే 33 1/3% ఎక్కువ మొత్తంలో లీజును పునరుద్ధరించడానికి అంగీకరిస్తే, ఏది ఎక్కువ అయితే దానిని అద్దెగా నిర్ణయించవలసినదిగా తెలియజేసియున్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ పేరు మరియు రెన్యూవల్ చేయవలసిన షాపుల నంబర్లు ఈ దిగువ పట్టికలో తెలియజేయడమైనది.

| వ. సంఖ్య | కాంప్లెక్స్ నంబరు | కాంప్లెక్స్ పేరు | లీజు రెన్యూవల్ చేయవలసిన షాపు నంబర్లు | లీజు రెన్యూవల్ చేయవలసిన మొత్తము షాపుల సంఖ్య |
|---|---|---|---|---|
| *1* | *2* | *3* | *4* | *5* |
| 1 | 28 | గరిమెళ్ల సత్యనారాయణ షాపింగ్ కాంప్లెక్స్-I | 3, 4, 7, 8, 9 & 7A | 6 |
| 2 | 29 | గరిమెళ్ల సత్యనారాయణ షాపింగ్ కాంప్లెక్స్-II | FFW2 | 1 (2 Spells) |
| 3 | 49 | సి.వి.ఆర్.కమర్షియల్ కాంప్లెక్స్ | 14, A6, D12, D18, D24, D42, A1, A2, A3, A4, A7, B28, B31, B32, B33, B34, C5, D13, D15, D16, D17, D20, D25, D37, D38 & D9 | 26 (2 Spells) |

కావున, ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, పై పట్టికలో పేర్కొనబడిన షాపుల యొక్క లీజు ప్రారంభ తేది, ప్రస్తుతపు అద్దె, సదరు అద్దెపై 33 1/3% పెంపుదల చేయగా వచ్చు మొత్తము మరియు ఆయా కాంప్లెక్స్ ల సమీపములో ప్రస్తుతము కొనసాగుచున్న అద్దె రెండిటిలో ఏది ఎక్కువ అయితే ఆ మొత్తము పెంచుటకు ప్రతిపాదించిన వివరములతో కూడిన జాబితాను యిందుతో జతపరచుచూ, ఆయా షాపులకు ఎదురుగా ప్రతిపాదించిన కాలములకు లీజు పొడిగించు విషయమై నిర్ణయము కొరకు స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N3-114775/2025 – E.No.100119)

6/199- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన గాంధీ పార్కు ఎదురుగా గల (4 Wheeler) పార్కింగ్ ప్రదేశము మరియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక వైపు గల పార్కింగ్ ప్రదేశముల నందలి పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకు ఇచ్చుటకుగాను ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) ద్వారా ది.18-08-2025న టెండరు నోటీసును దినపత్రిక నందు ప్రచురించగా, సదరు టెండరు కొరకు ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు ఎవరూ టెండరులను దాఖలు చేసియుండలేదు. మరలా, ది.24-09-2025న షార్టు టెండరు నోటీసును దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు నోటీసు ప్రకారము ది.03-10-2025న ఈ- ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal)ను తెరవగా, సింగిల్ బిడ్డర్ టెండరు దాఖలు చేయగా, టెండరు నిబంధనల ప్రకారము ఆఫీసు వారు సూచించిన విధముగా, ట్రేడ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, GST డాక్యుమెంట్ మరియు బ్యాంకు ఎకౌంటు మొదటి పేజి మొదలైన పత్రములు సమర్పించియున్నందున, సింగిల్ బిడ్డర్ ఓపెన్ ఆక్షన్ నందు పాల్గొనుటకు అర్హత పొందియున్నారు. తదుపరి, సదరు బిడ్డర్ ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు ఓపెన్ ఆక్షన్ లో కోట్ చేసిన వివరములు ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

**గాంధీ పార్కు ఎదురుగా గల (4 Wheeler) పార్కింగ్ ప్రదేశము మరియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక వైపు గల పార్కింగ్ ప్రదేశములు (Tender ID No.25305):**

| వ. నెం. | టెండరుదారు ని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్ విల్ రూ. | ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు కోట్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 6 | 7 |
| 1 | M/s.GMR Enterprises, Vijayawada. | 49,11,062/- | 49,31,062/- | Rs.12,27,800/- through online vide payment ID No.67357, Dt.01-10-2025 | సింగిల్ బిడ్డర్ |

పై పట్టిక ప్రకారము, M/s.GMR Enterprises, Vijayawada వారు ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు రూ.49,31,062/-లు హెచ్చు మొత్తము కోట్ (Quote) చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ మొత్తమునకు రూ.20,000/-లు అదనముగా ఉన్నది.

కేంద్ర ప్రభుత్వము వారు నోటిఫికేషన్ నెం.12/2017 Central Tax (Rate) Under GST, Point No.4, Chapter No.99) అనుసరించి పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపు ఇవ్వవచ్చునని అకౌంట్స్ కన్సల్టెంట్ వారు సూచనలు యిచ్చియున్నారు. కావున, అకౌంట్స్ కన్సల్టెంట్ వారు ఇచ్చిన సూచనల ప్రకారం, పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపును స్థాయి సంఘము వారి తీర్మానము నెం.SC/2022-2023/187, ది.06-02-2023 నందు ఆమోదించడమైనది.

కావున, గాంధీ పార్కు ఎదురుగా గల (4 Wheeler) పార్కింగ్ ప్రదేశము మరియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక వైపు గల పార్కింగ్ ప్రదేశములకు M/s.GMR Enterprises, Vijayawada వారు ఈ-ఆక్షన్ పోర్టల్ (e-Auction Portal) నందు హెచ్చు మొత్తము రూ.49,31,062/-లు ఆఫర్ చేసినందున, పై తెలిపిన కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారము, GSTని మినహాయించుచూ మరియు సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా చెల్లించు పద్ధతిపై, ఐదు నెలవారీ వాయిదాల మొత్తము రూ.20,54,610/- (రూ.4,10,922/- X 5 నెలలు) లను సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించిన తదుపరి గాంధీ పార్కు ఎదురుగా గల (4 Wheeler) పార్కింగ్ ప్రదేశము మరియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక వైపు గల పార్కింగ్ ప్రదేశముల నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును M/s.GMR Enterprises, Vijayawada వారికి ఒక సంవత్సర కాలము పాటు లీజు కేటాయించు విషయముపై నిర్ణయము కొరకు స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N2-110023/2024 – E.No.89727)

7/200- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన రాజీవ్ నగర్ నందలి మునిసిపల్ పార్కులో 360 చ.అడుగుల విస్తీర్ణముతో గల తాత్కాలిక షెడ్ ను ఒక సంవత్సరము కాలమునకు ఆఫర్ చేసిన గుడ్ విల్ రూ.1,66,000/-లు, గుడ్ విల్ పై అమలులో ఉన్న GST @ 18% రూ.29,880-/లతో కలిపి రూ.1,95,880-/లు మరియు నెలవారీ అద్దె రూ.5,667/-లు మరియు GST @ 18%తో కలిపి చెల్లించు పద్ధతిపై శ్రీ దావు నాగ ఆంజనేయులు గారికి లీజుకు యిచ్చుటకుగాను ఆమోదించిన స్థాయి సంఘము వారి తీర్మానము నెం.SC/2023-24/210, dt.10-01-2024ను చదవడమైనది.

శ్రీ దావు నాగ ఆంజనేయులు, లీజుదారుడు నెలవారీ అద్దె రూ.5,667/-లు + GST @ 18%తో కలిపి ఏప్రిల్-2025 వరకు ఎటువంటి బకాయిలు లేకుండా చెల్లించియున్నారు. రాజీవ్ నగర్ నందలి మునిసిపల్ పార్కులో గల తాత్కాలిక షెడ్ కు ప్రస్తుత లీజు కాలపరిమితి ది.02-02-2025తో ముగిసినది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన రాజీవ్ నగర్ నందలి మునిసిపల్ పార్కులో 360 చ.అడుగుల విస్తీర్ణముతో గల తాత్కాలిక షెడ్ కు, ప్రస్తుతము చెల్లించుచున్న నెలవారీ అద్దె మొత్తముపై 33 1/3% చొప్పున పెంచి రూ.7,556/- (ప్రస్తుతం చెల్లించుచున్న నెలవారీ అద్దె రూ.5,667/- + 33 1/3% పెంచిన రూ.1,889/-)లు చెల్లించు పద్ధతి పై శ్రీ దావు నాగ ఆంజనేయులు, లీజుదారుడికి మరియొక మూడు సంవత్సరముల కాలమునకు అనగా ది.03-02-2025 నుండి 02-02-2028 వరకు లీజు పొడిగించు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N4-120602/2023 – E.No.47906)

8/201- ది సబ్-జైళ్ల అధికారి, FAC, కృష్ణా జిల్లా, విజయవాడ వారు వారి లేఖ No. DSJO/VJA/SA/1135/2025, Dt.25-09-2025 నందు ప్రస్తుత సబ్-జైళ్ల కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు వెంటిలేషన్ సరిగా లేకపోవడం, గాలి తక్కువగా వుండుట వలన ఊపిరాడక ఇబ్బందులు కలుగుచున్నందున, జిల్లా సబ్-జైళ్ల కార్యాలయాన్ని నెలవారీ అద్దె ప్రాతిపదికన ప్రస్తుత భవనం నుండి మరియొక భవనానికి మార్చడానికి అనుమతి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరిలోని జైళ్ల మరియు కరెక్షనల్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్, శాఖ వారిని అభ్యర్థించగా, సదరు శాఖ వారు మెమో నెం. W2/79/2023, తేదీ.06-04-2023 ద్వారా అనుమతి మంజూరు చేయడమైనది.

అందుపై, జిల్లా సబ్-జైళ్ల కార్యాలయ వసతి కొరకు భవనములను పరిశీలించగా, సుమారు 1512 చదరపు అడుగుల విస్తీర్ణముతో ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం కాంప్లెక్స్ నందలి మొదటి అంతస్తులో ఖాళీగా వున్నదని గుర్తించినందున, సదరు బ్లాకును సబ్-జైళ్ల అధికారి, FAC, కృష్ణా జిల్లా, విజయవాడ వారికి జిల్లా సబ్-జైళ్ల కార్యాలయం ఏర్పాటుకు అద్దె ప్రాతిపదికన చదరపు అడుగుకు రూ.15/-ల అద్దె చెల్లింపుపై జైళ్ల శాఖకు సదరు బ్లాకును కేటాయించవలసినదిగా కోరియున్నారు.

అందుపై, ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం కాంప్లెక్స్ నందలి మొదటి అంతస్తు నందు 1,512 చ.అడుగుల విస్తీర్ణము గల A-బ్లాకు ఖాళీగా వున్నదని మరియు సదరు బ్లాకును ది సబ్-జైళ్ల అధికారి, FAC, కృష్ణా జిల్లా, విజయవాడ వారికి జిల్లా సబ్-జైళ్ల కార్యాలయం ఏర్పాటుకు వారికి కేటాయించవచ్చునని రెవిన్యూ ఇనస్పెక్టరు-III (ఎస్టేట్స్) వారు రిమార్కుల నందు తెలియజేసియున్నారు.

ప్రభుత్వము వారు G.O.Ms.No.37, Finance (FMU-TR&B) Department, dt.07-03-2016 నందు వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయములు ప్రైవేటు బిల్డింగ్ లలో ఏర్పాటు చేసుకొను సందర్భములో చెల్లించవలసిన అద్దెను విజయవాడ ప్రాంతములో చ.అ నకు రూ.15/-లు చెల్లించవలసినదిగాను మరియు ప్రతి రెండు సంవత్సరముల లీజు కాలము తదుపరి నిర్ణయించిన అద్దె పై 5% పెంపుదలతో చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీచేసియున్నారు.

కావున, ది సబ్-జైళ్ల అధికారి, FAC, కృష్ణా జిల్లా, విజయవాడ వారు కోరిన విధముగా, విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం కాంప్లెక్స్ నందలి మొదటి అంతస్తు నందు 1,512 చ.అడుగుల విస్తీర్ణము గల A-బ్లాకును ది సబ్-జైళ్ల అధికారి, FAC, కృష్ణా జిల్లా, విజయవాడ వారికి జిల్లా సబ్-జైళ్ల కార్యాలయం ఏర్పాటుకు కేటాయించుచూ, పై పేర్కొనిన ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి చ.అ నకు రూ.15/-లు చొప్పున లెక్కించగా, సదరు A-బ్లాకుకు నెలసరి అద్దె రూ.22,680/- (1,512 Sft. X Rs.15/- per Sft.)లుగా నిర్ణయిస్తూ రెండు సంవత్సరముల లీజుకు కేటాయించు విషయమై స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.N5-102034/2021 – E.No.49786)

9/202- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 57వ డివిజన్ ఆర్. ఆర్. పేట లోని G+3 అపార్ట్మెంట్స్ వెనుక ఉన్న పరిసర ప్రాంతలలో అంతర్గత రోడ్లు కచ్చా రోడ్లు అయి ఉండుట వలన, ఇటీవల వచ్చిన బుడమేరు వరదల వలన సదరు కచ్చా రోడ్లు పూర్తిగా పాడై పోయి ప్రజలు మరియు వాహనాలు వెళ్ళుటకు ఇబ్బందిగా ఉన్నది కావున సదరు పాడైపోయిన రోడ్లు WMM లేదా GSB రోడ్లు వేయమని సదరు ప్రాంత నివాసులు కోరియున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ 49.85 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| వరుస నెం. | ప్రతిపాదిత పని పేరు | అంచనా విలువ (రూ . లక్షలు ) |
|---|---|---|
| 1 | Formation of Roads With GSB & WMM to G+3 Apartments Backside Cross Roads in New RR Peta In 57th Division. | 49.85 |

అధికారులు పరిశీలించి ప్రాధాన్యత ప్రాతిపదికపై వెనువెంటనే సదరు రోడ్లను పునరుద్ధించి ప్రజలకు తిరిగి రవాణా సౌకర్యమును కల్పించుటకు మౌఖిక ఆదేశములు జారీ చేసినారు.కావున సదరు పనిని అత్యవసరముగా చేపట్టవలసిన దృష్ట్యా గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతి తీసుకొని వి.యం.సి. సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు చేసిన పనిని టెండర్లు పిలిచి పని జరుగుచున్నది. కావున సదరు పనిని చేపట్టుటకు టెండర్లు పిలిచిన విధానమును ర్యాటిఫై చేయుటకు ప్రస్తుత స్టాండింగ్ కమిటీకి ప్రతిపాదించుటకు కోరడమైనది.
(Rc.No.E11-118289/2024)

10/203- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 64వ డివిజన్ కండ్రిక లోని భీమరెడ్డి రామిరెడ్డి రోడ్డు ఎదురుగా ఉన్న పరిసర ప్రాంతాలలో అంతర్గత రోడ్లు కచ్చా రోడ్లు అయి ఉండుట వలన, ఇటీవల వచ్చిన బుడమేరు వరదల వలన సదరు కచ్చా రోడ్లు పూర్తిగా పాడై పోయి ప్రజలు మరియు వాహనాలు వెళ్ళుటకు ఇబ్బందిగా ఉన్నది. కావున సదరు పాడైపోయిన రోడ్లు WMM లేదా GSB రోడ్లు వేయమని సదరు ప్రాంత నివాసులు కోరియున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ 38.62 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| వరుస నెం. | ప్రతిపాదిత పని పేరు | అంచనా విలువ (రూ. లక్షలు ) |
|---|---|---|
| 1 | Formation of Roads With GSB & WMM to Bhimreddy Ramireddy road Internal Roads in Kandrika 64th Division. | 38.62 |

అధికారులు పరిశీలించి ప్రాధాన్యత ప్రాతిపదికపై వెనువెంటనే సదరు రోడ్లను పునరుద్ధించి ప్రజలకు తిరిగి రవాణా సౌకర్యమును కల్పించుటకు మౌఖిక ఆదేశములు జారీ చేసినారు. కావున సదరు పనిని అత్యవసరముగా చేపట్టవలసిన దృష్ట్యా గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతి తీసుకొని వి.యం.సి. సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు చేసిన పనిని టెండర్లు పిలిచి పని జరుగుచున్నది. కావున సదరు పనిని చేపట్టుటకు టెండర్లు పిలిచిన విధానమును ర్యాటిఫై చేయుటకు ప్రస్తుత స్టాండింగ్ కమిటీ కి ప్రతిపాదించుటకు కోరడమైనది.
(Rc.No.E11-118292/2024)

11/204- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 57వ డివిజన్ ఆర్. ఆర్.పేట లోని మసీద్ పరిసర ప్రాంతలలో అంతర్గత రోడ్లు కచ్చా రోడ్లు అయి ఉండుట వలన, ఇటీవల వచ్చిన బుడమేరు వరదల వలన సదరు కచ్చా రోడ్లు పూర్తిగా పాడై పోయి ప్రజలు మరియు వాహనాలు వెళ్ళుటకు ఇబ్బందిగా ఉన్నది. కావున సదరు పాడైపోయిన రోడ్లు WMM లేదా GSB రోడ్లు వేయమని సదరు ప్రాంత నివాసులు కోరియున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికిగాను 2024-25 SSR ను అనుసరించి రూ 49.01 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| వరుస నెం. | ప్రతిపాదిత పని పేరు | అంచనా విలువ (రూ . లక్షలు ) |
|---|---|---|
| 1 | Formation of Roads With GSB & WMM to Masjid Cross Roads in New RR Peta In 57th Division. | 49.01 |

అధికారులు పరిశీలించి ప్రాధాన్యత ప్రాతిపదికపై వెనువెంటనే సదరు రోడ్లను పునరుద్ధించి ప్రజలకు తిరిగి రవాణా సౌకర్యమును కల్పించుటకు మౌఖిక ఆదేశములు జారీ చేసినారు. కావున సదరు పనిని అత్యవసరముగా చేపట్టవలసిన దృష్ట్యా గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతి తీసుకొని వి.యం.సి. సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు చేసిన పనిని టెండర్లు పిలిచి పని జరుగుచున్నది. కావున సదరు పనిని చేపట్టుటకు టెండర్లు పిలిచిన విధానమును ర్యాటిఫై చేయుటకు ప్రస్తుత స్టాండింగ్ కమిటీకి ప్రతిపాదించుటకు కోరడమైనది.
(Rc.No.E11-118264/2024)

12/205- విజయవాడ నగర పాలక సంస్థ నందు ఉన్న 64 వ డివిజన్ లోని కుందా వారి కంద్రిక నందు గల శ్రీ సిటీ వెంచర్ కు త్రాగునీటి సదుపాయం కల్పించవలసినదిగా సదరు వెంచర్ వారు కోరియున్నారు.సదరు శ్రీ సిటీ వెంచర్‌కు నీటి సరఫరాను అందించడానికి, సమీపంలోని ELSR నుండి 200mm డయాతో 1.30 కి.మీ పొడవుతో కొత్త లైన్ వేయవలసి ఉన్నది. అందుకు గాను, SOR 2024-25 ఆధారంగా పర్యవేక్షణ ఛార్జీలతో సహా రూ.48.53 లక్షలకు అంచనాలు తయారు చేయుటమైనది.

సదరు వెంచర్ కు నీటి సరఫరాను ఈ క్రింది నిబంధనల ఆధారంగా ఇవ్వబడును:

A) పైప్ లైన్ వేయడానికి లబ్ధిదారుడు మొత్తం అంచనా వ్యయం మరియు పర్యవేక్షణ ఛార్జీలతో కలిపి రూ.48.53 లక్షలు.
B) నిర్మాణ దశలో నీరు అందించబడదు.
C) VMC యొక్క ఉప-చట్టాలలో పేర్కొన్న విరాళం మరియు పన్నులతో వ్యక్తిగత HSC లు అందించబడతాయి
D) కొత్త పైప్ లైన్ వేయుట కొరకు VMC ద్వారా టెండర్లు పిలవడం ద్వారా అమలు చేయబడుతుంది.

కావున "Providing Water Supply Facilities to Sree City venture from NSC Bose Nagar ELSR to Pathapadu Road in 64th Division " పని కోసం M/s.SRK టౌన్‌షిప్ నుండి అంచనా ఛార్జీలు మరియు పర్యవేక్షణ ఛార్జీలు తో కలిపి రూ.48.53 లక్షల అంచనా ఛార్జీలలో 100% సేకరించుటకు మరియు వ్యక్తిగత గృహాలకు విరాళం మరియు పన్నుల వర్తింపు VMC యొక్క ఉప-చట్టాల ప్రకారం చేపట్టుటకు గాను ప్రాధాన్యత ప్రాతిపదికపై సదరు పనిని అత్యవసరముగా చేపట్టవలసిన దృష్ట్యా గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతి తీసుకొని వి.యం.సి. సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు చేసిన పనిని టెండర్లు పిలిచి పని జరుగుచున్నది. కావున సదరు పనిని చేపట్టుటకు టెండర్లు పిలిచిన విధానమును ర్యాటిఫై చేయుటకు ప్రస్తుత స్టాండింగ్ కమిటీ కి ప్రతిపాదించుటకు కోరడమైనది.
(Rc.E11-103685/2025)

13/206- విజయవాడ నగరపాలక సంస్థ 32వ డివిజన్ అయోధ్య నగర్ డ్రైనేజి పంపింగ్ స్టేషన్ నుండి బుడమేరు బ్రిడ్జి వరుకు CK రెడ్డి రోడ్ వెంబడి ఉన్న 300mm dia DI పంపింగ్ మెయిన్ పాతది అగుటవలన తరచుగా లికేజిలు ఏర్పడుచున్నవి. ఈ లీకేజిలు వలన సివరేజి వాటర్ బయటకు వచ్చి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నాయి, మరియు ఆ ప్రాంతంలో ఆరోగ్య మరియు పర్యావరణ సమస్యలకు కారణమవుతున్నాయి.

పై తెలిపిన అంశాలను దృష్టిలో ఉంచుకొని, ప్రదేశమును పరిశీలించి ప్రస్తుత పాత పంపింగ్ మెయిన్ పైప్ లైన్ స్థానంలో కొత్త 300mm dia D.I K9 పైప్‌లైన్‌తో మార్చవలసి ఉన్నది, తద్వారా సివరేజి వాటర్ బయటకు రాకుండా మరియు తరుచు మరమ్మత్తుల సమస్య నివారింప బడుతుంది.

కావున దిగువన తెలియపరిచిన పనికి గాను చేసిన అంచనా విలువ రూ. 30.00 లక్షలు SSR 2024-25 ప్రకారము వి.యం.సి సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచటమైనది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Replacement of Age-old 300mm Dia Sewer pumping main with 300mm Dia DI K9 Pipe Line from Ayodhya Nagar DP Station to Budameru Bridge along CK Reddy Road in 32nd Division Works Division-II area | 30.00 |

(Rc.E11-118028/2025)

14/207- విజయవాడ నగర పాలక సంస్థ, పరిధిలో ఇటీవలి సంవత్సరాల్లో భూగర్భజల స్థాయి క్రమంగా తగ్గిపోవడం వలన తాగునీటి సరఫరా మరియు ఇతర అవసరాల కోసం నీటి కొరత సమస్య తీవ్రమవుతోంది. వర్షాకాలంలో పడే నీటిని సక్రమంగా సేకరించకపోవడం వలన, అది వృథా అవుతూ, భూగర్భజలాల నీటి మట్టము తరిగి పోతున్నాయి.

ఈ పరిస్థితుల్లో ఉన్నత అధికారుల ఆదేశముల మేరకు పట్టణంలో వర్షపు నీటి సంరక్షణ (Rain Water Harvesting) పద్ధతులను ప్రోత్సహించడం అత్యంత అవసరమైందిగా భావిస్తున్నాము. వర్షపు నీటి సేకరణ ద్వారా భూగర్భజల నిల్వలు పెరగడమే కాకుండా, పట్టణంలో నీటి కొరతను నివారించవచ్చు.

ఈ నేపథ్యంలో, పట్టణంలోని సర్కిల్–3 పరిధిలోని అన్ని వార్డుల్లో మొత్తం 18 వర్షపు నీటి సేకరణ నిర్మాణాలను (Rain Water Harvesting Structures) ఏర్పాటు చేయాలని నిర్ణయించడమైనది. ఈ నిర్మాణాల ద్వారా వర్షపు నీటిని భూగర్భజలాల్లోకి చొప్పించడానికి అనువైన విధంగా సాంకేతిక పద్ధతులు అనుసరించబడతాయి.

విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-3 పరిధిలో వర్షపు నీటి సంరక్షణ గుంతలు (Rain Water Harvesting Pits) తక్షణమే ఏర్పాటు చేయుటకు SSR 2024-25 రేట్ల ప్రకారము అంచనాలు తయారుచేయగా రూ.49.50 లక్షలు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Providing 18 No's of Rain Water Harvesting Pits at Various Locations in Works Division-III area. | 49.50 |
| | Total | 49.50 |

సదరు ఖర్చును అనగా రూ.49.50 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచటమైనది.
(Rc.E4-118008/2025)

15/208- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/- లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి ర్యాటిఫికేషన్ తీసుకొనవలసినదిగా తెలియచేసియున్నారు. గవర్నమెంట్ వారి ఉత్తర్వులను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు 2025-26 ఆర్ధిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరుల ప్రకారం ది.01.04.2025 నుండి ది.30.06.2025 వరకు పరిపాలనా ఆమోదము పొందిన రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతిపై మరియు ఇతర పనులు పూర్తికాబడుటకు, వివిధ గవర్నమెంట్ ప్రోగ్రాములకు, నిర్వహణ చేపట్టబడిన అత్యవసరమైన 180 పనుల వివరములు తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు 2025-26 ఆర్ధిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరుల ప్రకారం పరిపాలనా ఆమోదము పొంది నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యవసరమైన 180 పనుల వివరములు జతపరచి స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.
(ఆర్.సి.E4-106123/2025)

16/209- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని 48వ శానిటరీ డివిజను నందు అవుట్ సోర్సింగ్ వర్కర్ (APCOS) గా పనిచేయుచున్న శ్రీమతి మంతిన చిన్నమ్మ ది.23-09-2024న అనారోగ్య కారణముగా మరణించినారు.

శ్రీమతి పిల్ల రామలక్ష్మి, D/o. మంతిన చిన్నమ్మ తన తల్లి గారు విజయవాడ నగరపాలక సంస్థలో APCOS వర్కర్ గా పనిచేయుచూ అనారోగ్య కారణముగా, ది.23-09-2024న మరణించినందున, మానవతా ధృకృదంతో నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) క్రింద రూ.2,00,000/-లు ఇప్పించవలసినదిగా కోరియున్నారు.

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.25 (FINANCE (HR.I-Plg. & Policy), Dt.18-02-2019 ప్రకారము ఎవరైనా కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ వర్కర్ సర్వీసులో ఉండగా మరణించిన రూ.2,00,000/లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) గా చెల్లించవచ్చునని తెలిపియున్నారు.

కావున, సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వులు ప్రకారము రూ.2,00,000/లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) ను మరణించిన మంతిన చిన్నమ్మ గారి కుమార్తె శ్రీమతి పిల్ల రామలక్ష్మి గారికి చెల్లించు నిమిత్తము, గౌరవ స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్15-108880/2025)

17/210- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని 61వ శానిటరీ డివిజను నందు అవుట్ సోర్సింగ్ వర్కర్ (APCOS) గా పనిచేయుచున్న శ్రీ మండేపుడి పుష్పరాజు గారు 61వ శానిటరీ డివిజను శానిటరీ విధులు నిర్వహించుచూ గుండె పోటు కారణముగా ది.17-02-2025న మరణించినారు.

శ్రీమతి మండేపూడి మేరీ లలిత కుమారి, W/o మండేపుడి పుష్పరాజు తన భర్త గారు విజయవాడ నగరపాలక సంస్థలో APCOS వర్కర్ గా పనిచేయుచూ గుండె పోటు కారణముగా ది.17-02-2025న మరణించినందున, మానవతా ధృకృదంతో నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) క్రింద రూ.2,00,000/-లు ఇప్పించవలసినదిగా కోరియున్నారు.

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.25 (FINANCE (HR.I-Plg. & Policy Dt.18-02-2019 ప్రకారము ఎవరైనా కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ వర్కర్ సర్వీసులో ఉండగా మరణించిన రూ.2,00,000/లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) గా చెల్లించవచ్చునని తెలిపియున్నారు.

కావున, సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వులు ప్రకారము రూ.2,00,000/లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) ను మరణించిన మండేపుడి పుష్పరాజు గారి భార్య శ్రీమతి మండేపూడి మేరీ లలిత కుమారి గారికి చెల్లించు నిమిత్తము, గౌరవ స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్15-103841/2025)

18/211- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని సిల్క్-II నందు అవుట్ సోర్సింగ్ వర్కర్ (APCOS) గా పనిచేయుచున్న శ్రీమతి కాటుపల్లి తిరుపతమ్మ దీ.29-04-2025న గుండెపోటు కారణముగా ఆసుపత్రికి తరలించుచుండగా మరణించినారు.

శ్రీ కాటుపల్లి గురునాథం, S/o. కాటుపల్లి తిరుపతమ్మ తన తల్లి గారు విజయవాడ నగరపాలక సంస్థలో APCOS వర్కర్ గా పనిచేయుచూ గుండెపోటు కారణముగా, దీ.29-04-2025న మరణించినందున, మానవతా ధృక్పదంతో నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) క్రింద రూ.2,00,000/-లు ఇప్పించవలసినదిగా కోరియున్నారు.

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.25 (FINANCE (HR.I-Plg. & Policy Dt.18-02-2019 ప్రకారము ఎవరైనా కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ వర్కర్ సర్వీసులో ఉండగా మరణించిన రూ.2,00,000/లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) గా చెల్లించవచ్చునని తెలిపియున్నారు.

కావున, సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వులు ప్రకారము రూ.2,00,000/లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) ను మరణించిన కాటుపల్లి తిరుపతమ్మ గారి కుమారుడు శ్రీ కాటుపల్లి గురునాథం గారికి చెల్లించు నిమిత్తము, గౌరవ స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్15-109933/2025)

19/212- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 4 షెల్టర్ హోమ్ ల నిర్వహణను ఒక సంవత్సరమునకు అనగా 1) రూట్స్ హెల్త్ ఫౌండేషన్, వెహికల్ డిపో వారికి 2) ఆదర్శ రూరల్ హెల్త్ అండ్ ఎకనామిక్ డెవలప్మెంట్ సొసైటీ, హనుమాన్ పేట 3) ఇంటిగ్రేటెడ్ హ్యూమన్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్, సితార సెంటర్ 4) సుదర్శన్ సేవా సంస్థ, రాణిగారి తోట వారికి ఒక సంవత్సర కాలమునకు ప్రభుత్వ GO.No.347 Date 29-10-2018 నందు జారీచేసిన ఉత్తర్వులలో నిర్ణయించిన విధముగా Maintenance charge లు చెల్లించు ప్రాతిపదిక పై నిర్వహణను వారికి అప్పగించుటకు స్థాయి సంఘం వారి ఆమోదము కొరకు స్థాయి సంఘం వారి ముందుంచడమైనది.

కావున నాలుగు షెల్టర్ లు 1) రూట్స్ హెల్త్ ఫౌండేషన్, వెహికల్ డిపో వారికి 2) ఆదర్శ రూరల్ హెల్త్ అండ్ ఎకనామిక్ డెవలప్మెంట్ సొసైటీ, హనుమాన్ పేట 3) ఇంటిగ్రేటెడ్ హ్యూమన్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్, సితార సెంటర్ 4) సుదర్శన్ సేవా సంస్థ, రాణిగారి తోట వారికి స్వాధీనము చేసిన తేది నుండి ఒక సంవత్సర కాలము నిర్వహించుటకు ఈ క్రింది విధముగా Operational and Maintenance charges చెల్లించవలెను.

1) రూట్స్ హెల్త్ ఫౌండేషన్ వారికి 100 పడకల సామర్థ్యం గల వెహికల్ డిపో నైట్ షెల్టర్ నిర్వహించుటకు O & M చార్జీలు రూ.12,00,000/- లు G.O.Ms.No.511,dt.28-12-2013 of the MA & UD(UBS) Department మరియు G.O.Ms.No.347,dt.29-10-2018 of the MA & UD(UBS) Department ప్రకారము చెల్లించు విషయమై,

2) ఆదర్శ రూరల్ హెల్త్ అండ్ ఎకనామిక్ డెవలప్మెంట్ సొసైటీ వారికి 100 పడకల సామర్థ్యం గల హనుమాన్ పేట నైట్ షెల్టర్ నిర్వహించుటకు O & M చార్జీలు రూ.12,00,000/- లు G.O.Ms.No.511, dt.28-12-2013 of the MA & UD(UBS) Department మరియ G.O.Ms.No.347,dt.29-10-2018 of the MA & UD(UBS) Department ప్రకారము చెల్లించు విషయమై,

3) ఇంటిగ్రేటెడ్ హ్యూమన్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ వారికి 100 పడకల సామర్ధ్యం గల సితార సెంటర్ నైట్ షెల్టర్ నిర్వహించుటకు O & M చార్జీలు రూ. 12,00,000/- లు G.O.Ms.No.511,dt.28-12-2013 of the MA & UD(UBS) Department మరియు G.O.Ms.No.347,dt.29-10-2018 of the MA & UD(UBS) Department ప్రకారము చెల్లించు విషయమై,

4) సుదర్శన్ సేవా సంస్థ వారికి 50 పడకల సామర్ధ్యం గల రాణిగారి తోట నైట్ షెల్టర్ నిర్వహించుటకు O & M చార్జీలు రూ. 6,00,000/- లు G.O.Ms.No.511,dt.28-12-2013 of the MA & UD(UBS) Department మరియు G.O.Ms.No.347,dt.29-10-2018 of the MA & UD(UBS) Department ప్రకారము చెల్లించు విషయమై తగు నిర్ణయం కొరకు స్థాయి సంఘం వారి ముందు ఉంచడమైనది.

(Rc.U4-138078/2019)

20/213- విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సభ్యులు శ్రీమతి మొహమ్మద్ రెహానా నాహిద్, శ్రీ శీరంశెట్టి పూర్ణ చంద్ర రావు, శ్రీమతి ఉద్దంటి సునీత, శ్రీమతి షేక్ రహమతున్నీసా మరియు శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి గార్లు విజయవాడ నగరపాలక సంస్థ లోని కార్పోరేటర్స్ అందరూ స్టడీ టూర్ (విజ్ఞాన యాత్ర) కొరకు 1) ముంబై, 2) పూణే, 3) నాసిక్, 4) వడోదర, 5) అహ్మదాబాద్ మరియు 6) రాజస్థాన్ మొదలగు నగరపాలక సంస్థలను పరిశీలించి అచ్చట కొనసాగుచున్న అభివృద్ధి పనులను పరిశీలించుట కొరకు ఆయా నగరముల సందర్శనార్థము ఆమోదము కోరియున్నారు.

కావున, సదరు ప్రతిపాదనను ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచటమైనది.
(ఆర్.సి.యం.3-118241/2025)

21/214- విజయవాడ నగరపాలక సంస్థ సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-09-2025 నుండి ది.30-09-2025వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.
[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,
,, ఫ్లోర్ లీడర్ గార్లకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీ కె.ప్రభుదాస్,
సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**<u>ఆర్ సి. ఎమ్3-108634/2021, తేది: 27-11-2025</u>**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.23-10-2025 గురువారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ i/c.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,

,, కమీషనరు గారి టేబుల్ నకు.

## <u>ది.23-10-2025న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు</u>

| | |
|---|---|
| 1 / 194 | ధృవీకరించడమైనది. |
| 2 / 195 | వాయిదా వేయడమైనది. |
| 3 / 196 | వాయిదా వేయడమైనది. |
| 4 / 197 | ఆమోదించడమైనది. |
| 5 / 198 | వాయిదా వేయడమైనది. |
| 6 / 199 | వాయిదా వేయడమైనది. |
| 7 / 200 | వాయిదా వేయడమైనది. |
| 8 / 201 | ఆమోదించడమైనది. |
| 9 / 202 | ర్యాటిఫై చేయడమైనది. |
| 10 / 203 | ర్యాటిఫై చేయడమైనది. |
| 11 / 204 | ర్యాటిఫై చేయడమైనది. |
| 12 / 205 | వాయిదా వేయడమైనది. |
| 13 / 206 | ఆమోదించడమైనది. |
| 14 / 207 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 15 / 208 | ర్యాటిఫై చేయడమైనది. |
| 16 / 209 | ఆమోదించడమైనది. |
| 17 / 210 | ఆమోదించడమైనది. |
| 18 / 211 | ఆమోదించడమైనది. |
| 19 / 212 | ఆమోదించడమైనది. |
| 20 / 213 | స్థాయీ సంఘ సభ్యుల ప్రతిపాదనను ఆమోదించుచూ గౌరవ కార్పోరేటర్ల విజ్ఞాన యాత్రకు సంబంధించిన ఏర్పాట్ల నిమిత్తం ఇంగినీరింగ్ విభాగము వారికి పంపుటకు తీర్మానించడమైనది. |
| 21 / 214 | రికార్డు చేయడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

ఎజెండా లోని 21/214 వ అంశమునకు అనుబంధం:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.01-09-2025 నుండి 30-09-2025 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (1)

| వ. నెం. | వివరములు | 01-09-2025 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30-09-2025 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 3,08,51,059 | 20,39,90,453 | 23,48,41,512 | 20,51,69,962 | 2,96,71,550 |
| b | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 34,71,46,192 | 8,13,33,385 | 42,84,79,577 | 19,98,61,053 | 22,86,18,524 |
| 2 | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 0 | 0 | 0 | 0 | 0 |
| 3 | అమృత్ పథకము | 0 | 0 | 0 | 0 | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 5,61,41,050 | 0 | 5,61,41,050 | 0 | 5,61,41,050 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 196,86,87,341 | 0 | 196,86,87,341 | 0 | 196,86,87,341 |
| 6 | **ఇతర ఫండ్స్** | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,60,993 | 0 | 4,60,993 | 0 | 4,60,993 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 3,72,798 | 0 | 3,72,798 | 0 | 3,72,798 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 14,93,655 | 0 | 14,93,655 | 0 | 14,93,655 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 2,58,371 | 0 | 2,58,371 | 0 | 2,58,371 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 12,65,110 | 0 | 12,65,110 | 0 | 12,65,110 |
| 6 | రే (RAY) | 8,60,591 | 0 | 8,60,591 | 0 | 8,60,591 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,56,723 | 0 | 32,56,723 | 0 | 32,56,723 |
| 8 | రోడ్లు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 16,06,651 | 0 | 16,06,651 | 0 | 16,06,651 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 49,082 | 0 | 49,082 | 0 | 49,082 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.01-09-2025 నుండి 30-09-2025 వ తేది వరకు జమ ఖర్చు వివరములు

(2)

| వ. నెం. | వివరములు | 01-09-2025 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30-09-2025 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 10 | లబ్ధిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 1,24,751 | 0 | 1,24,751 | 0 | 1,24,751 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,42,569 | 0 | 17,42,569 | 0 | 17,42,569 |
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,42,482 | 0 | 2,42,482 | 0 | 2,42,482 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 8,585 | 0 | 8,585 | 0 | 8,585 |
| 15 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 39,34,523 | 0 | 39,34,523 | 0 | 39,34,523 |
| 16 | యం పి ఫండ్స్ (M.P.Grant) | 23,83,807 | 0 | 23,83,807 | 0 | 23,83,807 |
| 17 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 11,65,126 | 0 | 11,65,126 | 0 | 11,65,126 |
| 18 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 19 | స్వచ్చాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 31,881 | 0 | 31,881 | 0 | 31,881 |
| 20 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 12,10,188 | 0 | 12,10,188 | 0 | 12,10,188 |
| 21 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 3,31,732 | 0 | 3,31,732 | 0 | 3,31,732 |
| 22 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 50,60,788 | 0 | 50,60,788 | 0 | 50,60,788 |
| 23 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 24 | దుర్గగుడి అభివృద్ధి నిధులు (దసరా మెయిన్ టెన్స్) | 27,03,143 | 0 | 27,03,143 | 0 | 27,03,143 |

| 01-09-2025 నుండి 30-09-2025 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | (3) |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ.) |
| 1 | పన్నులు | 15,33,74,563 |
| 2 | ఇతర పన్నులు | 3,31,93,912 |
| 3 | క్లాప్ వెహికల్స్ అమౌంట్ PD ఎకౌంటు నుండి బదిలీ | 2,19,77,857 |
| 4 | DPMS | 1,30,72,927 |
| 5 | ఇతరములు | 6,37,04,579 |
| | **మొత్తం** | **28,53,23,838** |
| | **ఖర్చులు** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 11,76,38,513 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 37,80,639 |
| 3 | గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు మరియు కో ఆప్టేడ్ మెంబర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్ ఎలవెన్స్ | 4,41,200 |
| 4 | జీత భత్యములు | 46,13,380 |
| 5 | ఇ.ఎస్.ఐ చెల్లింపులు | 31,37,452 |
| 6 | జి ఎస్ టి చెల్లింపులు | 59,73,838 |
| 7 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 12,71,690 |
| 8 | వాహనముల అద్దె చెల్లింపులు | 14,66,804 |
| 9 | వాయిస్ సెక్షన్ "సీ" బిల్లులు | 2,02,381 |
| 10 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 24,24,000 |
| 11 | పి. అర్.ఓ. గౌరవ వేతనము | 39,700 |
| 12 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 3,47,000 |
| 13 | లీగల్ సెల్ "సీ" బిల్లులు | 4,00,500 |
| 14 | ఇంజనీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 77,493 |
| 15 | ఎస్టేట్ సెక్షన్ "సీ" బిల్లులు | 3,42,857 |
| 16 | పి. అర్.ఓ. సెక్షన్ "సీ" బిల్లులు | 2,23,447 |
| 17 | హార్టికల్చర్ సెక్షన్ "సీ" బిల్లులు | 3,06,710 |
| 18 | యు సి డి సెక్షన్ "సీ" బిల్లులు | 16,07,082 |
| 19 | వార్డు సెక్రటేరియట్స్ సెల్ "సీ" బిల్లులు | 2,85,000 |
| 20 | అడిషనల్ కమీషనర్ (ప్రాజెక్ట్స్) సెక్షన్ "సీ" బిల్లులు | 1,00,000 |
| 21 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 3,10,610 |
| 22 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 8,134 |
| 23 | పెట్రోల్ కొనుగోలు | 19,94,569 |
| 24 | టెలిఫోన్ బిల్లులు | 2,65,092 |
| 25 | CPS ఎంప్లాయిస్ షేర్ | 85,259 |
| 26 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 2,64,46,537 |
| 27 | లుబ్రికేంట్ ఆయిల్ కొనుగోలు | 28,24,400 |
| 28 | ఎక్స్గ్రేషియా చెల్లింపులు | 13,00,778 |
| 29 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి క్రొత్త స్తంభముల కొరకు చెల్లింపులు | 8,29,663 |
| 30 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 18,78,565 |
| 31 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల కరెంటు చెల్లింపులు | 21,46,669 |
| 32 | ఎస్.బి.ఐ లోన్ చెల్లింపులు | 2,24,00,000 |
| | **మొత్తము** | **20,51,69,962** |

(4)

| విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.8448001020102001001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. ల ది. 01-09-2025 నుండి 30-09-2025 వరకు పంపబడిన బిల్లుల వివరములు | | |
|---|---|---|
| వ.నెం. | వివరములు | మొత్తం (రూ.) |
| 1 | కంటిన్యూజెంట్ బిల్లలు చెల్లింపులు | 2,92,92,185 |
| 2 | ఎ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 9,85,91,011 |
| 3 | క్లాప్ చెల్లింపులు | 7,19,77,857 |
| | **మొత్తము** | **19,98,61,053** |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

21/10/25

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

21/10/25

21.10.25